# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | **రసికరాజ తగువారము కామా?** | వసుంధర | . . . | రు. 72-00 | రు. 60-00 |
| 2. | **నేనూ-చీకటి** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 3. | **కాశీభట్ల వేణుగోపాల్ కథలు** | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 4. | **కథామహల్ - 2001** | 20 మంది రచయితలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 5. | **బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు** | కవన శర్మ | . . . | రు. 75-00 | రు. 60-00 |
| 6. | **కథామహల్ - 2002** | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 7. | **'రచన' కార్టూన్లు** | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 8. | **దిగంతం** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 9. | **మంచుపూవు** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 10. | **చిరునవ్వు వెల ఎంత?** *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 11. | **హంసగీతం** *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 12. | **ఈతరం స్త్రీ** *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 13. | **కథావాహిని - 2003** | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 14. | **తపన** *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 15. | **శ్రీరాముని దయచేతను..** *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 16. | **కథావాహిని - 2004** | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 17. | **పసిడి మనసులు** | జి. జానకీశాస్త్రి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 18. | **కథావాహిని - 2005** | 30 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 19. | **'రచన' అనువాద కథలు** | 30 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 20. | **'రచన' అనువాద నవలలు** | ముగ్గురు రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 21. | **సాలెగూడు** www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 22. | **కథావాహిని - 2006** | 27 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 23. | **కథాప్రహేళిక కథలు** | వివిన మూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 24. | **ఔనా...!** *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 25. | **చంద్ర కార్టూన్లు** | చంద్ర | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 26. | **విలువల వెల ఎంత?** | ఎలక్ట్రాన్ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 27. | **ఐసిసియు** *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 28. | **వీరవిక్రమార్కము (అను) బొమ్మలు చెప్పిన కథలు** | పాలెపు బుచ్చిరాజు | . . . | రు. 80-00 | రు.70-00 |
| 29. | **కథావాహిని - 2007** | 26 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 30. | **కథావాహిని - 2008** | 24 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 31. | **అందేవ్ కథలు** | అందే గోపాలకృష్ణమూర్తి | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 32. | **కథావాహిని - 2009** | 36 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 33. | **మా కుటుంబం** *(హాస్యరచనా తోరణం)* | కవనశర్మ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 34. | **కోతి రాతలు** *(ఇకిలింపుల హాస్య కదంబం)* | కవనశర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 35. | **కథావాహిని - 2010** | 28 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 36. | **అగ్నిమాల** *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | | రు. 60-00 | రు. 50-00 |
| 37. | **మృత్యులోయ** *(పిల్లల రంగుల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 38. | **మనిషి మరక** | అక్కినపల్లి సుబ్బారావు కథలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 39. | **ది ఎపిడమిక్ - హెచ్‌వైడి వైరస్** *(నవల)* | డా. చిత్తర్వు మధు | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 40. | **కథావాహిని - 2011** | 21 మంది రచయితలు | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 41. | **తెలుగు కవుల అపరాధాలు** | ఇంద్రగంటి శ్రీకాంతశర్మ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 42. | **ఒకే ఒక్క మిథునం** *(10 కాపీలు)* | శ్రీరమణ | . . . | రు. 400-00 | రు. 300-00 |
| 43. | **కపాల దుర్గం** *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 44. | **కథావాహిని - 2012** | 22 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 45. | **కుజుడి కోసం** *(నాలుగో సహస్రాబ్ది నవల)* | డా. చిత్తర్వు మధు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 46. | **అగ్రహారం కథలు** | వేదుల సుభద్ర | . . . | రు. 200-00 | రు. 180-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. TALPA SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్ముకు తోడు రిజిష్టర్డు పోస్టు ఖర్చు నిమిత్తం రూ.17/- అదనంగా జతచేసి ఎమ్.ఓ/ మల్టిసిటీ చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి కోరిన పుస్తకాలను రిజిష్టర్డు పోస్టులో పంపగలము. **V.P.P.** పద్ధతి లేదు.

DD to be drawn in favour of 'VAHINI BOOK TRUST' payable at 'HYDERABAD'

వాహిని బుక్‌ట్రస్ట్

"యద్దనపూడి వారి ఇల్లు"

ఇం.నెం. 1-9-286/2/P - (రెండవ అంతస్తు)

విద్యానగర్, హైదరాబాద్ - 500044

సంపుటి : 12
సంచిక : 8
నవంబరు : 2012

240

పేజీలు : 100
వెల :
₹ 25/-

ముఖచిత్రం : నాటి (నేటి) అరాజకీయం :: చిత్రకారుడు : చంద్ర (1969)

చిరునామా : 1-9-286/2/P ; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర); హైదరాబాద్ - 500 044
ఫోన్ : (ఆ) : 040 - 2707 1500 :: (ఇ) : 040 - 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com : Visit : www.rachana.net*

సంపాదకీయం..... 5

ప్రత్యేక రచన :
మరుమల్లెలలో మామయ్య.... మన మల్లాది రామయ్య
- డా॥ తాతిరాజు వేణుగోపాల్ 52

## కథలు

కథాపీఠం కథ : ఏకానేకం - శారద 23
కథాపీఠం కథ : మబ్బుతునక
- అరిపిరాల సత్యప్రసాద్ 27
కథాపీఠం కథ : ఇది కథ కాదు... మరి!
- 'ఎన్.వి.యస్' 31
అనగనగా ఒక మంచి ఆహ్లాదకర కథ :
మన రాజధాని పోకడ
-యం.యల్.పతి 48
మాయ - నాయుని కృష్ణమూర్తి 64
కోణాలు - యోగానంద్ 69
అనగనగా ఒక మంచి కథ :
కర్పూరకేళి
- సోమంచి వినయభూషణరావు 73
మార్గదర్శి
- ఎలక్ట్రాన్ 86

## సీరియల్ రచనలు

శత్రుదేవోభవ
- వసుంధర 11
రామకాండం
- కవన శర్మ 38
అమెరి'కాకమ్మ'కబుర్లు
- వంగూరి చిట్టెన్ రాజు 94

## శీర్షికలు

ఉత్తర రచన 6
పజిలింగ్ పజిల్ - 240
నిర్వహణ : సుధామ 8
అమృతవర్షిణి - డా॥ కె.వి.రమణ 37
సాహితీ వైద్యం
- వసుంధర 78

## అక్కడక్కడక్కడా

36 చంద్ర కార్టూన్లు

వచ్చే సంచికలో .....
అనగనగా ఒక మంచి కథ :: ఉదరపోషణార్థం : వేమూరి సుబ్రహ్మణ్యం

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





**మార్కెటింగ్**
**పచిపాల మార్కెటింగ్**
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమయత్‌నగర్, హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702

*సంపాదకుడు*
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**
***అసోసియేట్ ఎడిటర్***
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***





1968-69లలో 'జై తెలంగాణా!' ఉద్యమం ఉధృతంగా సాగింది. అప్పుడప్పుడే విద్యార్థిదశ కుబుసాన్ని కొద్దికొద్దిగా విడుస్తున్న కాలం కావడంతో ఉద్యమంలో ఇమడకుండా ఉండలేకపోవడం జరిగింది. నిజానికప్పుడు భాగ్యనగర వాసులందరూ ప్రాంతీయతల కతీతంగా ఆ ఉద్యమానికి 'సై' అన్నారు. బహుశః అందుకు కారణం అప్పటికి హైదరాబాదులో బి.హెచ్.ఇ.యల్., ఇసిఐయల్, డిఫెన్స్ లాబ్స్, ప్రాగా టూల్స్, ఆల్విన్ లాంటి కొద్ది సంస్థలు మాత్రమే ఉండడం కావచ్చు. దేశం నాలుగు చెరగుల నుంచీ వచ్చి హైదరాబాదులో స్థిరనివాసం ఏర్పరచుకున్న వారికి ఈ రాజకీయ విభజన గురించి పట్టలేదు. నిజానికానాటి ఉద్యమనేత మరో నెల రోజులపాటు అమ్ముడుపోకుండా ఉండి ఉంటే రాష్ట్ర విభజన సజావుగా, ఎలాంటి అడ్డంకులూ లేకుండా, జరిగి ఉండేది. అందుకు తార్కాణం 1972-73లలో ఊపందుకున్న 'జై అంధ్రా!' ఉద్యమం. ఆ రెండు ఉద్యమాల నాయకులూ 'చిన్ని నా బొజ్జకి శ్రీరామరక్ష' అనుకుని ఉద్యమాలని నీరుగార్చి రాజకీయ లబ్ధిపొందారు. అందుకేనేమో ఈనాడు మధ్యతరగతి వారిని నిర్లిప్తత ఆవరించింది. కలిసున్నా, విడిపోయినా సామాన్యుడికి ఒరిగేదేమీ ఉండదన్న నమ్మకం! ఒరిగేదల్లా రాజకీయ నాయకులకీ, బిల్డర్లకీ, అరాచక శక్తులకీ, పారిశ్రామికవేత్తలకీనూ! ఎలా అయినా విద్యార్థి-ఉద్యోగుల-శ్రామికుల ఉద్యమాలు అణగద్రొక్కబడుతూనే ఉంటాయి. రావిశాస్త్రిగారి 'అంతిమ దశ' కథలో లాగా ఎన్ని పరిమాణాలు చోటుచేసుకున్నా ప్రపంచం సాగిపోతూనే ఉంటుంది.

1969లో రాజ్‌భవన్ ముందు అటువైపు రక్షణ దళాలు, రైలు పట్టాలవైపు ఉద్యమకారులు. అసలు జరిగిందేమిటో గుర్తులేదుగానీ ఫైరింగ్ జరిగి కుర్రాళ్లు పిట్టల్లా రాలిపోయారు. అఫీషియల్ సంఖ్య సింగిల్ డిజిట్‌లో ఉన్నా ప్రత్యక్షంగా చూసిన వాళ్లకి ఆ సంఖ్య రెండంకెలన్నది ఖచ్చితంగా తెలుసును. ఈనాడు ఆ చరిత్రే పునరావృతమౌతోంది. నాయకులందరూ సురక్షితంగానే ఉన్నారు - ఉంటున్నారు. సామాన్యులే బలౌతున్నారు. ఆ నిజం తెలుసుకోలేకే సామాన్యుడు సామాన్యుడుగానే మిగిలిపోతున్నాడు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకునే 1969లో 'జ్యోతి' దీపావళి సంచికకు చిత్రకారుడు చంద్ర కార్టూన్లతో కొలాజ్ కవర్ పేజీ రూపొందించారు. బహుశః తెలుగులో అదే పూర్తి స్థాయి తొలి పొలిటికల్ కవర్ పేజీనేమో! అదే సంవత్సరం గాంధీజీ శత జయంతి కావడం యాధృచ్ఛికం! మరో ఏడేళ్లలో 150వ జయంతి రానుండగా ఈనాటి పరిస్థితులకు ఆ కవర్ పేజీ సరిగ్గా నప్పుతుందనిపించింది. చేయాల్సిందల్లా ఒక్క గాంధీజీని ఒదిలేసి మిగతా పాత్రల స్థానంలో ఈనాటి నాయకులని ఊహించుకుంటే సరిపోతుంది.

అవినీతిపరుడైన ఏ నాయకుడైనా *'నాయకుడిగా మీ ఎదుగుదల అబ్బో...'* అంటే ఎదుటివాడు, *'ఆఁ పోదురూ! మీకన్నానా?'* అంటుండడం మనందరికీ తెలిసిన విషయమే గదా! *'దొందూ దొందే!'* అని సణుక్కుని ఊరుకుంటుంటాం - చేసేదేంలేక!

ఏదేమైనా సామాన్యుడు సామాన్యుడుగానే ఉంటూ ఉంటాడు.

సామాన్యుడు కాని వాడు అసామాన్యుడుగా ఎదిగిపోతూనే ఉంటాడు. అదంతే!

శాయి **240**

**ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

# ఉత్తరం రచన

పజిలింగ్ పజిల్ నెగ్గిన వారికి పుస్తకాలు పంపుతామన్న మాట శుష్క వాగ్దానంగానే మిగిలిపోతూ వుందన్నది విజేతలైన నా మిత్రుల ఫిర్యాదు. దీనికి మీ సమాధానం?

– డి.ఎస్.ప్రభావతి (వక్కలంక)

*(ఫిర్యాదులోని అభియోగం నూటికి రెండు వందల పాళ్లు అక్షర సత్యం. పత్రిక సకాలంలో తీసుకురావడమన్నది అన్ని పనులనూ త్రోసిరాజంటోంది. అలాగే చందాదారుల ముగింపు సంఖ్యలను మార్చడం కూడానూ! పుస్తకాలన్నీ సిద్ధంగా ఉన్నాయి. డిసెంబరు నెలాఖరులోగా అందరు విజేతలకూ పంప గలమనుకుంటున్నాము. జనవరి నుండీ ఏ నెలకానెల పంపా లన్నది సత్సంకల్పం! – సం॥)*

'రచన' ప్రతీ నెలా ఎంతో ఆకర్షణీయంగా వుంటోంది. ముఖ్యంగా నన్నాకట్టుకున్నవి వంగూరి చిట్టెన్‌రాజుగారి 'అమెరి కాకమ్మ కథలు', 'పజిలింగ్ పజిల్'. చక్కటి హాస్యం, నిత్యజీవిత సంఘటనలు–సంభాషణలతో వ్రాస్తున్న చిట్టెన్‌రాజుగారికి అభినందనలు! పజిలింగ్ పజిల్‌లో కొన్ని గళ్లు పజిల్‌గానే వుంటు న్నాయి.

'అమృతవర్షిణి' ద్వారా డా॥ కె.వి.రమణగారందించిన (అందిస్తున్న) సూక్తిదాయక విశేషాలు బావున్నాయి.

'రామకాండం' ఆకట్టుకుంటోంది.

జోకులు అలరిస్తున్నాయి.

సెప్టెంబరు నెలలో వంగూరి వారి కథ లేకపోవడం లోటని పించింది.

– పి. విజయలక్ష్మి (కాకినాడ)

అక్టోబరు సంచికలో – ముఖ్యంగా – చంద్ర కార్టూనులు నేటి పరిస్థితులకు అద్దం పట్టేలా వున్నాయి. తెలంగాణపై కార్టూన్, విద్యుత్ సరఫరాపై కార్టూను పత్రికకు తలమానికం!

ఉత్త రచన కాక, పస గలిగిన రచనలు, ఇంకా ఇంకా చదివించాలన్న తపన పుట్టించే రచనలకు ప్రాధాన్య మివ్వండి. 'గుండు కథ' ఆహ్లాదకరంగా వుంది.

'ఆకాశవాణిలో నా అనుభవాలు' బాగున్నాయి. అనువాదం గురించి చక్కగా వ్రాశారు. అనువాదం ఒక ఉంపుడుకత్తె వంటిది. స్పష్టత సాధించాలంటే భాష సరళంగా, సులభంగా వుండాలని విడమర్చి వివరించారు.

'అమృతవర్షిణి'లో డా॥ కె.వి.రమణగారు 'బాధ్యతతో కూడిన హక్కుల' గురించి బాధ్యతాయుతంగా వివరించారు.

– డా॥ శివభూషణం (కర్నూలు)






## నెల నెలా రెండు కథలకు, చెరో అర్థ వెయ్యిన్నూట పదహారు రూపాయలు బహుమతి!

శ్రీ జనార్దన మహర్షి తెలుగు చలనచిత్రరంగ రచయితగా అందరికీ సుపరిచితులు. 'వెన్నముద్దలు' రచయితగా సాహితీప్రియుల నాకట్టుకున్నారు. 'గుడి' (నవల), 'నాకు నేను రాసుకున్న ప్రేమలేఖ' (విలక్షణ రచన), కవిగానే కన్నుమూస్తా (కవితలు) – నేరుగా, పుస్తక రూపంలో ప్రచురించారు. 'గుడి' నవల ఆధారంగా మంచి అభిరుచితో 'దేవస్థానం' చిత్రాన్ని స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. దాన్ని చూసిన ఓ మిత్రుడు 'సినిమా అంటూ తీస్తే ఇలాంటి సినిమానే తీయాలి' అన్నాడు. అదీ ఆ సినిమా స్థాయి!

ఆయన ప్రతీ నెలా 'రచన'లో ప్రచురింపబడే కథల (అనువాద కథ; కథాపీఠం కథలు మినహాయించి)లో రెండింటికి చెరో అర్థ వెయ్యిన్నూటపదహారు రూపాయల బహుమతి యివ్వ సంకల్పించారు. అక్టోబరు, 2012 'రచన'లో ప్రచురింపబడిన – **అహో... ఆంధ్రభోజా! : వసుంధర ; సౌందరనందం : 'శివాని' ; ఆలస్యంగానైనా ఆమని : పి. కృపాకర్ –** కథలను ఈ బహుమతికి అర్హమైనవిగా నిర్ణయించడం జరిగింది. బహుమతి పొందిన కథకులకు అభినందనలు!

బహుమతి ప్రదాత అందజేసే చెక్కులను కథారచయితలకు పంపడం జరిగింది.

– సంపాదకుడు

**ఆకాశవాణిలో నా అనుభవాలు**

పత్రికా పరిభాషలో 'కొన్ని అనివార్య కారణాల వల్ల' ఈ సంచికలో ఈ ధారావాహికను ప్రచురిచలేకపోయాము. వచ్చే సంచిక నుంచీ యధాప్రకారం కొనసాగుతుంది. -సం॥



కథాపీఠం

# ఏకానేకం

మనిషీ మనిషీ రాజకీయం.
మనిషికి మనిషి మానవీయం!
– వసుంధర

**రై**లు నిశ్శబ్దంగా ప్లాట్‌ఫారం మీదికొచ్చి ఆగింది. చలికి గజగజా వణుకుతూ మెడ చుట్టూ మఫ్లర్ గట్టిగా బిగించి కట్టుకుని రైల్లోకి జొరబడ్డాడు రఘు. 'ఈ యేడు జులైలోనే చలి మొదలైంది అడిలైడ్‌లో' అనుకున్నాడు చేతులు రెండూ రుద్దుకుంటూ. వచ్చి రెండేళ్ళైనా ఈ చలి అలవాటు కావటంలేదెందుకో.

రైలు నెమ్మదిగా బయల్దేరి, ఆపైన వేగం పుంజుకుని, ఊర్నించి విసిరేసినట్టుండే ఆ ప్రదేశం వదిలి అడిలైడ్ నగరం వైపు పరిగెత్త సాగింది. అసలే చలి. దానికి తోడు శనివారం పొద్దున్నే ఏడు గంటలవటంతో రైల్లో జనం చాలా పల్చగా వున్నారు. ఆ మాటకొస్తే ఈ వూళ్ళో ఎప్పుడైనా జనం పలచగానే వున్నట్టనిపిస్తుంది, మా విశాఖతో పోలిస్తే, అనుకుని నవ్వుకున్నాడు.

తనైనా పరీక్షలు దగ్గరకొస్తున్నాయి, ఇంట్లో చదువు కావటం లేదు, లైబ్రరీలో చదవొచ్చని బయల్దేరాడు. రాత్రి నగరంలో ఒక పెద్ద హోటల్లో ఎవరిదో పెళ్ళి రిసెప్షను వుంది. అక్కడ వెయిటరుగా పనిచేయటానికి ఒప్పుకున్నాడు. పగలంతా లైబ్రరీలో చదువుకుని రాత్రికి అక్కడికెళ్ళొచ్చు. వున్నట్టుండి గుర్తొచ్చింది – మధ్యాహ్నం మూడు నించీ అయిదింటి వరకూ కింగ్ విలియం స్ట్రీట్‌లో ఒక చిన్న కన్వీనియెన్స్ స్టోరులో పని చేస్తానని ఒప్పుకున్నాడు.

హబ్బా! వున్నపనితోనే చస్తుంటే మళ్ళీ ఇదొకటా! – మూలిగాడు.

ఏం బావుకుందామని ఈ వూరొచ్చాడో కానీ పనితో నలిగిపోతున్నాడు. ఎవర్నేమని ఏం లాభం! అంతా స్వయంకృతం.

ఆంధ్ర దేశంలో వున్న లక్షలాది ఇంజినీరింగ్ కాలేజీల్లో వున్న ఒక కాలేజీలో బి.యి. అయిందనిపించాడు. దానితో వుద్యోగం వస్తుందో రాదో, ఒక ఫారిన్ డిగ్రీ వుంటే ఉద్యోగావకాశాలు బాగుండొచ్చన్న ఆశతో ఇక్కడి కొచ్చాడు. అక్కడ హైదరాబాదులో వున్నప్పుడు ఈ యూనివర్సిటీ వాళ్ళూ, ఏజెంటూ అరచేతిలో స్వర్గం చూపించారు. రెండేళ్ళు ఈ కంప్యూటరు కోర్సు చదివితే చాలు, ఇక్కడ పర్మనెంటు రెసిడెన్స్ వస్తుందనీ, ఇక్కడే నిలదొక్కుకోవచ్చనీ ఆశ పెట్టారు. అసలు నాది ఈ కంప్యూటరు ఫీల్డు కాదయ్యా అంటే, ఈ రోజుల్లో అందరూ సాఫ్ట్ వేర్ ఇంజినీర్లే అని తననే దబాయించారు.

బోలెడంత డబ్బు ఖర్చు పెట్టి ఇక్కడికొస్తే – ఇదొక ఊరూ పేరూ లేని కాలేజీ. నగరం నడిబొడ్డున వుండే సవాలక్ష సందుగొందుల్లో ఒక మారుమూల సందులో ఒక పురాతనమైన భవనంలో ఒక రెండు మూడు ఫ్లోర్లు మాత్రం వీళ్ళవి. వారానికి రెండో మూడో రోజులు లెక్చర్లు. కంప్యూటర్ లేబొరేటరీ పేరుకి మాత్రమే! దీనికంటే అక్కడ తను చదివిన ఆ డొక్కు ఇంజినీరింగ్ కాలేజీయే నయమనిపించింది. పైగా ఇప్పుడు కొత్త ఇమ్మిగ్రేషన్ రూలు ప్రకారం, డిగ్రీ చేతికొచ్చింతరువాత యేదాది పాటు ఉద్యోగం చేస్తేనే పి.ఆర్. యిస్తారట. ఈ బోడి డిగ్రీకి తనకి ఉద్యోగం ఇచ్చేదెవరు?

కాలేజీనిండా పంజాబ్, గుజరాత్ నించొచ్చిన యువకులు. వాళ్ళకి చదువూ, డిగ్రీల మీది కంటే డబ్బు సంపాదించాలన్న యావ మెండు. తనూ మొదట్లో యూనివర్సిటీ రూలు ప్రకారం వారానికి ఇరవై గంటలే పని చేసేవాడు. కానీ ఇప్పుడు డాలరు – రూపాయి మారకం పెరగటంతో కాలేజీ యెగ్గొట్టి మరీ పని చేసి అయిదారొందల డాలర్లు ఇంటికి పంపుతున్నాడు. రాత్రనక పగలనకా ఈ చిన్నాచితకా పనులు చేస్తుంటే చదువుకోవడానికి టైమెక్కడ? ఇదిగో, దాని ఫలితమే, ఈ ఆఖరి వారంలో చదవటమూ, మెంటల్ టెన్షనూ!

✪ ✪ ✪

రైల్వే స్టేషనులో రైలు దిగి అడిలైడ్ యూనివర్సిటీ వైపు

(మిగతా భాగం పత్రికలో చదవండి)

గౌరవ

# మబ్బుతునక

కథాపీఠం

> బ్రతుకు బాటలో పరుచుకుందుకు ఒకటా, రెండా – ఎన్నో చక్కని, మెత్తని పూలిచ్చింది ప్రకృతి. ఆ పూలకి ముళ్లుంటే అది మాత్రం మన ఛాయిస్!
>
> – వసుంధం

"వాసంతీ... నాకు నిజంగా పిచ్చి పట్టిందా?" – అడిగాను నేను.

ఆమె నిర్దయగా నవ్వింది.

"ఈ ప్రపంచానికే పిచ్చి పట్టింది. అందుకే నిన్ను పిచ్చివాడు అంటోంది" – అలా అంటూనే నేల చూపులు చూస్తోంది వాసంతి.

"పోనీలే, నువ్వన్నా నమ్ముతున్నావు. నా పిచ్చి లోకంలో నేను బాగానే వున్నాను కదా! అయినా ఈ జనానికి వచ్చిన బాధేంటి ..?"

"మన లోకానికి, ఈ లోకానికి చాలా తేడా ఉంది విశ్వం. అదే వాళ్ళ బాధ..?" – చెప్పింది నవ్వుతూ.

"కాఫీ కలపనా?" – అడిగాను.

"వద్దు– అలా బయటికి వెళ్ళి నడుద్దాం పద.." – చెప్పింది.

"ఇంత రాత్రా" – అన్నాను.

ఆమె సమాధానం చెప్పకుండా లేచి బయటికి అడుగులేసింది.

నేను అనుసరించాను.

బయట ఊరంతా వెన్నెలలో తడుస్తోంది.

వాసంతి మబ్బుతునకలా ముందుకు నడుస్తోంది.

నేను చల్లగాలిలా అమె వెనకాల.

"ఎందుకు అంత తొందర... ఇద్దరం కలిసినడుద్దాం..." – అన్నాను

"అవును నిజమే! ఇద్దరం కలిసే నడుద్దాం అనుకున్నాం. కానీ నీ దారి వేరు... నా దారి వేరు అయిపోయాయి కదా!" అంది అడుగులు నిదానించకుండానే.

"అది అప్పుడు... ఇప్పుడు నేనూ నీ దారిలోకి వచ్చేశాను కదా"

"నువ్వు వచ్చేసరికి, నేను నీ కన్నా చాలా ముందుకి వెళ్ళిపోయాను కదా" అంది.

నాకు ఆమెను అందుకోవడం కష్టంగానే వుంది.

"సరే ఆ పార్కులో కూర్చుందామా?" – అడిగాను. ఇలా నడవటం కన్నా ఒక చోట కూర్చుంటే సులువనిపించింది.

పార్కు నిశ్శబ్దంగా వుంది. పూలమొక్కలన్నీ కొత్త అతిథుల్ని నిద్ర కళ్ళతో ఆహ్వానిస్తున్నట్లు తలలూపాయి.

ఇద్దరం ఒక సిమెంటు బెంచి మీద కూర్చున్నాం.

"ఏదైనా పాట పాడు..." – అడిగింది వాసంతి.

నేను గట్టిగా నవ్వేశాను.

"నేను పాటలు పాడి ఎన్ని సంవత్సరాలు అయిపోయిందో... అప్పుడు కాలేజి రోజుల్లో..."

"అదే... అప్పుడు క్యాంటీన్‌లో నన్ను చూసి పాడావు చూడు – 'తూ మెరీ జిందగీ హై... తూ మెరీ హర్ ఖుషీ హై' – ఆ పాట పాడు?"

ఆ జ్ఞాపకం ఒక్కసారి వెండి వెలుగులా ఆమె ముఖంలో మెరిసింది.

"లిరిక్స్ గుర్తులేవు..?" – ఏదో ఒక సాకు.

"నాకు గుర్తున్నాయిగా... నేను అందిస్తాలే.. పాడవూ ప్లీజ్.."

పాట మొదలైంది.

"సపనోమే ఆనేవాలీ బాహోమే కబ్ ఆయేగీ..." అన్నప్పుడు గట్టిగా నవ్వేసింది వాసంతి.

పాట ఆగిపోయింది.

"ఎందుకు ఆపావు?" – ఆమెకి ఎప్పుడూ రాని కోపం నటించింది.

"పాడమని అడిగి అలా నవ్వితే ఎలా పాడను? ముందే చెప్పాను పాటలు పాడి చాలా రోజులైందని?"

"నేను నవ్వింది అందుకు కాదు... అప్పుడు కాలేజీలో ఈ లైన్లు పాడినప్పుడు ఏం జరిగిందో గుర్తులేదా?" అంటూ మళ్ళీ నవ్వింది.

"గుర్తుంది... ఉన్నట్టుండి వచ్చి నన్ను కౌగిలించుకున్నావు..."

నవ్వొచ్చింది. సిగ్గేసింది. అంత అందమైన అమ్మాయి – అప్పుడెప్పుడో కాలేజి కేంటీన్‌లో – అందరి ముందు కౌగిలించు

(మిగతా భాగం పత్రికలో చదవండి)

అరిపిరాల సత్యప్రసాద్

# ఇది కథ కాదు... మరి!?

కథాపీఠం

చూసిన పాపం చెబితే పోతుందేమో!
కథకులందుకే కథలు, కవులందుకే కవితలు చెబుతారా?
– వసుంధర

"ఒక నిమిషం కథ వ్రాయండంటూ ఆహ్వానం పలికిన ఓ వారపత్రిక పకటన చూసి, 'అర్థవై సెకన్లలో చదివేసే కథేమిటా దేవుడా!' అనుకుంటూనే ఓ రోజంతా కష్టపడి ఓ కథ వ్రాసి పంపాను.

ఎవరో కొత్త రచయితలా ఉన్నాడు...! పోనీలే ఓ కథ వేసి చూద్దామనుకున్నట్టున్నారు... నేను వ్రాసిన కథ ప్రచురించారు. ఇప్పుడు మీరు చదవబోయేది అదే!

ఫరవాలేదా.. లేక బిజీగా ఉన్నారా..? మీ వాలకం చూస్తుంటే మాకు పనీపాటూ ఏమీలేదనుకున్నావా నీ కథ చదువుతూ కూర్చో డానికి... అందులోనూ కొత్త రచయితనంటున్నావు... అని పుస్తకం తీసి మడతపెట్టి పక్కన పడేసేలా ఉన్నారే...! ప్లీజండీ!... ఎన్నాళ్ల నుంచో వ్రాస్తుంటే ఇన్నాళ్లకి ఇదిగో ఈ పత్రిక వాళ్ళు దయతలచారు... చిన్న... బుల్లి... పొట్టి కథేనండీ!... కాకపోతే కథకి ముందు నా సోది కొంచెం... వెనుక ముక్తాయింపు కొంచెం ... అన్నీ కలిపి మొత్తం రెండు పేజీలు కూడా దాటదండి... అంతేనండి... ఒక్క రెండు నిమిషాలు... కాస్త ఓపిక పట్టేద్దురూ!

✪ ✪ ✪

సోమయ్య గోదారి ఒడ్డున ఉండే ఒక పల్లెటూరులో కూలిపని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. అదేమీ అంత పత్యేకమైన విషయం కాదనుకోండి. ఎందుకంటే మన దేశంలో రోజు కూలి చేసుకుని బతికేవాళ్ళే ఎక్కువ.

వాళ్లకు ఏ రోజు సంపాదించింది ఆ రోజు గడవడానికే సరి పోతుంది. సోమయ్య భార్య గౌరి కూడా ఆ ఊరిలోని రైతుల ఇళ్ళల్లో ఏదో పని చేస్తూ ఎంతో కొంత సంపాదిస్తూ ఉండేది.

అందుకే ఉన్నంతలో తృప్తిగా, ఆనందంగా జీవనం సాగిస్తు న్నారు. వాళ్ళకెలాగూ చదువు లేదు. కనీసం పిల్లలనైనా మంచి చదువులు చదివించాలనే ఆశతో పిల్లల్నిద్దరినీ దగ్గరలోని ఓ చిన్న కాన్వెంటులో చేర్పించారు. అయితే... ఈమధ్య చాలాచోట్ల లాభాల మాట అటుంచి పెట్టిన పెట్టుబడే రావడం లేదంటూ రైతులంతా కలిసి క్రాప్ హాలిడే ప్రకటించేసారు కదా! సోమయ్య ఉండే ఊరిలోనూ, చుట్టుపక్కల గ్రామాలలోనూ కూడా అదే పరిస్థితి. దానికితోడు కూలి దండగనుకున్నారో ఏమో రైతుల ఇళ్ళల్లో ఎవరి పనులు వాళ్ళే చేసుకోవడం మొదలుపెట్టి గౌరిని కూడా పనిలోకి పిలవడం మానేసారు. దానితో ఇద్దరికీ ఆ ఊరిలో పనుల్లేకుండా పోయాయి.

రోజు గడవడమే కష్టంగా మారిపోవడంతో సోమయ్య ఊళ్లో తెల్సినవాళ్ల దగ్గర అప్పు తెచ్చి రోజులు గడుపసాగాడు.

అలా రోజులు గడుస్తుండగా... ఓరోజు...

"అమ్మా! టీచర్ ఫీజు కట్టమన్నారే... ఇప్పటికే లేటయిపో యిందంట" అన్నారు పిల్లలిద్దరూ స్కూలు నుంచి వస్తూ.

"అలాగే! రేపు మీ అయ్యచేత పంపించేస్తాలే..." అంది గౌరి.

"ఫీజు కట్టకపోతే రేపు రానివ్వనన్నారు కూడా... అందరూ కట్టేసారంట... నేనూ తమ్ముడే కట్టలేదంట... నన్నయితే క్లాసులో చాలాసేపు నిలబెట్టారు కూడా... నాకయితే ఏడుపొచ్చేసింది తెలుసా..." అంది కూతురు బుంగమూతి పెట్టి.

"అయ్యో!... అలాగా... రేపు మీ అయ్యచేత పంపిస్తాగా... ఏవయ్యో.... ఎక్కడున్నావ్?" అంటూ బయటకొచ్చింది గౌరి.

"నేనూ విన్నానులేయే! అదే ఏమి సేయడమా అని ఆలో చిత్తున్నా..." అన్నాడు సోమయ్య..

"ఏం ఆలోచిత్తున్నావో... ఏమో! పెద్దదాన్ని కలాసులో నిల బెట్టారంట కూడా... పోయి ఎవరినన్నా అడగరాదూ..."

"తిండి గింజలు లేవు కాస్త సాయం చేత్తారేంటని ఎవరినైనా అడిగినా ఇత్తారేమో కానీ.. పిల్లల పీజుకి డబ్బులడిగితే ఎవరి

(మిగతా భాగం పత్రికలో చదవండి)

**ఎన్.వి.యస్.**



# ఆలోచన

ఎన్నో అద్భుతమైన విజయాలకు, మరెన్నో అఖండ భోగభాగ్యాలకు – అన్నిటికీ ఆరంభం ఆలోచనే. మన ఆలోచనలే మన భవిష్యత్తుకు పునాది. ఆ పునాది గట్టిగా వుంటే భవనం నిలబడుతుంది. లేని పక్షంలో కుప్పకూలుతుంది. మన ఆలోచనలు – ఆశావాదం వైపు పయనించవచ్చు. లేక నిరాశావాదం వైపు పయనించవచ్చు. ఆశావాదం వైపు పయనించే ఆలోచనల్ని Positive Thinking అంటాము. Positive Thinking సత్ఫలితాలనిస్తుంది. ఆశావాదులు ఉత్సాహంగా ఉంటారు. సంతృప్తిగా జీవిస్తారు. ధైర్యంతో వ్యవహరిస్తారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగిపోతారు. కష్టనష్టాల్ని ఎదుర్కొంటారు. ఆందోళన చెందరు. చొరవతో ఎప్పటికప్పుడు క్రొత్త క్రొత్త వ్యూహాలను రూపొందించుకుంటారు. వైఫల్యాల నుండి గుణపాఠం నేర్చుకొంటుంటారు. చేసిన తప్పుల్ని మళ్లీ చేయకుండా పురోగమిస్తారు. సవ్యంగా ఆలోచించే వారికి, వారి మానసిక శక్తి, శరీర దారుఢ్యం అండగా వుండి విజయాలను చేకూరుస్తాయి. Positive ఆలోచనలకు ముఖ్యమైనది – ఎవరో వస్తారనీ, ఏదో చేస్తారనీ, ఎదురు చూడ్డం కాదు. ఎవరికి వారే Motivate చేసుకోవాలి. ప్రపంచంలో పైకొచ్చిన ప్రతివారు Positive Thinkingతో, వాస్తవిక దృక్పథంతో, స్వయంకృషితో శ్రమించిన వారే. కళ్లున్నప్పుడు 'Paradise Lost' రచించిన John Milton – విధివశాత్తు గుడ్డివాడైనా – అతనికున్న Positive Thinkingతో గుడ్డితనాన్ని లెక్కచేయకుండా – కళ్లు పోయిన తర్వాత 'Paradise Regained' గ్రంథాన్ని రాయడంలో ఆయన ఆచంచల విశ్వాసాన్ని, అర్థం చేసుకోవలసిన వేదాంతమున్నూ మనం గుర్తించాల్సివుంది. Stephen Hawking ఆశావాదంతో తన భౌతిక అడ్డంకులన్నింటినీ అధిగమించగలిగాడు. Olympicsలో భారతదేశానికి మొట్టమొదటి పతకం సాధించి పెట్టిన కరణం మల్లీశ్వరి మన తెలుగింటి అమ్మాయి. ఎటువంటి విమర్శలొచ్చినా లెక్క చేయక ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగింది– విజయాన్ని సాధించాలన్న సవ్యమైన ఆలోచనతో. అనుకొన్నది సాధించి విమర్శించిన వాళ్లందరి నోళ్లు మూసివేసింది. విలువైన లక్ష్యాన్ని ఎంచుకొని అంచెలంచెలుగా అభివృద్ధి చేసుకొనే పథకంతో – స్వయంకృషితో, ఆత్మవిశ్వాసంతో – మధ్యలో ఎన్ని అవాంతరాలు ఎదురైనా – వాటిని అవకాశాలుగా భావిస్తూ పురోగమించడమే ఆశావాదుల లక్ష్యమూ; లక్షణము కూడ. ప్రపంచంలో ఎక్కువ శాతం మనుష్యులతో వున్న చిక్కలా – వారు తమ ఆశలతో, ఆకాంక్షలతో, భయాలతో, బాధలతో, అనుమానాలతో, ఆవేశాలతో, ఉద్రేకాలతో, ఉద్వేగాలతో, కావల్సినరీతిలో మేధస్సుతో ఆలోచింపక పోవడమే. చేసే పనిలో జయమో, అపజయమో కలగడానికి కారణం మనిషి శక్తియుక్తులు కాదు – కేవలం మనిషికున్న మానసిక దృక్పథాలు. నిరాశావాదం వైపు పయనించే ఆలోచనల్ని Negative Thinking అంటాం. ఎక్కువగా మనిషి పయనించే దారి ఇదే. ప్రతి మనిషీ ఎప్పుడో ఒకప్పుడు, ఎక్కడో ఒక చోట – జీవితంలో Negative Thinkingకు గురికాక మానడు. నిరాశావాదులు నిరుత్సాహపరులు, అసంతృప్తి జీవులు, భయాందోళనలకులోనై వ్యవహరిస్తారు. వైఫల్యాల నుండి గుణపాఠాల్ని నేర్చుకోలేరు. చేసిన తప్పును – తప్పని తెలిసీ – మళ్లీ మళ్లీ చేస్తూంటారు. దోష మనస్తత్వంతో – Guilty Conciousness – కృంగి కృశిస్తూంటారు. తఱచూ అనారోగ్యంపాలవుతూన్నారు. అపసవ్య ఆలోచనలే – Negative Thinkingయే – నిరాశావాదానికి మూలం. అపసవ్య ఆలోచనలు కలుపు మొక్కల్లాంటివి. పొలం ఎంత మంచిదైనా – పుష్కలంగా నీరు లభించినా – మంచి విత్తనాలను ఉపయోగించినా – వెలుతురూ, వానా, ఎరువులూ తగినంతగా ఉన్నా – కలుపుమొక్కల మూలంగా పంట దిగుబడి తక్కువవుతుంది. కలుపుమొక్కలను మొదటి నుండే గుర్తించి వాటిని పంటకు అడ్డురాకుండా జాగ్రత్త పడితే, ఆశించిన ఫలితాలు అందుతాయి. అప్పుడే భూమిలో వున్న అంతర్గత శక్తి – భూమిలో అంతర్గతంగా వున్న – శక్తి సద్వినియోగమవుతుంది. భూమిలాంటిదే మన మనస్సు!! Negative ఆలోచనలు మన పురోగతికి అడ్డుతగలకుండా జాగ్రత్త పడితే మనలో వున్న – అంతర్గత శక్తి – మన మనస్సులో అంతర్గతంగా వున్న శక్తి – ఆశావాదంతో స్పందించడానికి అవకాశముంటుంది. కొంత మంది మనుష్యులు ఏ పనీ చేయకుండా – ఊహాలోకంలో విచ్చలవిడిగా విహరిస్తూ, తీరని కోరికల్తో, వాంఛలతో సతమతమవుతూ, తఱచు తమకొచ్చే సమస్యలకు ఇతరులే కారణమనుకుంటారు. ఘర్షణ పడుతూంటారందరితో. పర్యవసానంగా మానవ సంబంధాలను విచ్ఛిన్నం చేసుకొంటారు. అత్యాశ, స్వార్థచింతన, ద్వేషం, అహంకారం లాంటి వ్యతిరేక భావాలు– Negative ఆలోచనలకు ప్రతిరూపాలు. తీరని కోరికలకు, భయాందోళనలకు మూలస్తంభాలు. ఆత్మవిశ్వాసక్షీణతకజ కారకాలు. అందుకే ఊహాలోకంలో విహరించకుండా ఊహలను నియంత్రించడానికి ప్రయత్నించాలి. మన ఆలోచనలు Negative Side లాగడానికి ప్రయత్నిస్తూంటే, సంతోషాన్ని, సంతృప్తినీ కల్గించే సవ్యమైన ఆలోచనలు ప్రవేశపెట్టి, నిరాశానిస్పృహలు కల్గించే ఆలోచనల్ని నెట్టివేయాలి. ఇతరుల కళ్లతో తమను తాము చూడ గలిగే నేర్పును సంతరించుకోవాలి. ఆలోచనలు ఒకదారి, ఆచరణ మరోదారిన వెళ్లితే ధ్యేయం నెరవేరదు. అందుకే ఆలోచనకూ, ఆచరణకూ సమన్వయం కుదుర్చుకోవాలి. వ్యక్తిత్వ లోపాలను గుర్తించి, వాటిని సరిదిద్దుకోవడానికి కృషి చేయాలి. ఆత్మవిశ్వాసంతో ఒక్క అడుగు ముందుకేయాలి!! ఆ అడుగు విజయపథంలో ముందడుగులా నిలవాలి!! ❖

## ఆహ్లాదకర కథ!

# మన రాజధాని పల్లెటోడ

యం. యస్. పతి

**దోస్తులారా!**

నేను ఇంతకుముందు మీకు హైదరాబాద్‌లో నా మొదటి రోజును గురించి చెప్పిన. ఇప్పుడు నాకు జర్ర పుర్సత్ (విశ్రాంతి) దొరికింది కాబట్టి నా రెండో రోజును గురించి చెప్పుత వినుండ్రి.

ఆగుండ్రి! నా రెండో రోజును గురించి చెప్పే ముందట నా గురించి జెర్ర చెప్పాలే! మీ లోపట కొందరు నన్ను పట్టి తెలివిలే నోన్నని అనుకుంటున్నరు. ఆ కాలంల రెండోది చదివిననంటే ఈ కాలంల పదోది చదువుతున్న పిల్లగాండ్ల కంటే కూడా ఎక్కువ తెలివి గలోడ్నే! అప్పటి చదువులకూ ఇప్పటి చదువులకూ ఎంతో ఫరక్ (భేదం) ఉంది. ఇయ్యాల్ల రేపటి చదువులు వట్టి వాన కాలపు చదువులు. అందుకని మీరు నాకు కూడా కొద్దో గొప్పో తెలివున్నదని ఇక ముందట అనుకుంటరని ఆశ పడుతున్న.

ఇక ఆ సంగతి పోనిచ్చి రెండో రోజు సంగతికి వస్తాం.

నేను పట్నంకు వచ్చిన మొదటి రోజంతా మామతోటి బస్సు లల్ల, రిక్షాలల్ల తిరుగుట్లనే సరిపాయె! అందుకని ఆ రోజు ఏమంత గమ్మతనిపియ్య లేదు. అందుకని రెండో రోజు నేనే ఒక్కణ్ణి పట్నమంత తిరిగొస్త ననుకొన్న. ఆ సంగతి మామ నడి గిన. ఆయన చాన మంచోడు కాబట్టి 'సరే పొమ్మ'ని వో రూపాయిచ్చిండు. అంతేగాక గౌలిపురలనే ఉన్న వో సైకిల్ టెక్సీకి నన్ను తీసుకుపొయ్యి ఆ టెక్సి మాలిక్(యజమాని)తోటి నాకు ములాకాత్ (పరిచయం) చేయించిండు. మా మామ లేకున్న కూడా నాకు సైకిల్ కిరాయికి ఇచ్చేటట్టు ఒప్పించిండు.

❖ ❖ ❖

నేను సైకిలెక్కి తొక్కబోయే ముందు మామ నాకు కొన్ని జాగ్రత్తలు చెప్పిండు :

"సైకిలెప్పటికి రోడ్డుకు ఎడమ దిక్కే నడిపియ్యాలె! ఎవరన్న అడ్డమొస్తే గంటి బజాయించాలె కాని గంటి బజాయించకుండనే పక్కకేలి తీసుకుపోవద్దు. గంటిలేని సైకిల్లూ, వెనుక డేంజర్ లైట్ లేని సైకిల్లు కిరాయికి తీసుకోవద్దు. సైకిలు మెల్లగ తొక్కాలె. జోర్ తోటి ఎవరికన్న టక్కరిస్తే పోలీసోల్లు పట్టుకుంటరు. సడకు మీదుండే తెల్ల లైను దాటిపోవద్దు. అట్ల పోతే సైకిలు కోర్టుకి పోతది"

అవన్నీ విన్నంక వాటిని గట్టిగ దిమాక్(మెదడ్లో)ల పెట్టుకొని సైకిలెక్కిన.

నా సైకిలు సిమిటి రోడ్డు మీద మోటరురికినట్టు ఉరుకుడు మొదలు పెట్టింది. మా వూర్లె సైకిలు ఎంత జోర్ తోటి తొక్కినా ఏనుగు నడిచినట్టు మెల్లమెల్లగా నడిచేది. కాని ఇక్కడ నున్నటి రోడ్డు మీద సర్రున జారిపోతుంది.

అట్ల తొక్కుకుంట చార్‌మినార్ దాక వచ్చిన. చార్‌మినార్‌కు ఎడమ చెయ్యి దిక్కు పోలీస్ ఠాన (స్టేషన్) ఉంది. అందుకని దాని ముందటికేలి సైకిలు మెల్లగ తొక్కుకుంట పోయిన. అది దాటంగనే రోడ్డుకు రెండు దిక్కుల వెండి, బంగారం దుకాణాలు శురువైనై. జర్ర దూరం పోయేవరకు ఒక చౌరస్తా (నాలుగు రోడ్ల కూడలి) వచ్చింది. దాని నడమ ఒక పెద్ద హౌజుంది. దాని మీద చుట్టూరా ఇనుప పైపులున్నై. ఆ పైపులకు చిన్న చిన్న పొక్కలున్నై. ఆ పొక్కలల్ల కేలి నీళ్ళు మీది చిమ్మిచ్చి పోస్తున్నై. దాని పేరు 'గుల్జార్ హౌజ్' అని ఒకాయన చెప్పిండు. ఆడ నిల బడి నాలుగు రోడ్లు దిక్కు చూసిన. దిక్కుకొక్కటి చొప్పున నాలుగు కమాన్లు(ఆర్చి)న్నై. అందుకని ఆ కమాన్ల నడుమున్నంత జాగను 'చార్ కమాన్' అని పిలుస్తురట!

అట్లనే ముందటికి పొయ్యి రెండో కమాన్ (దాని పేరే మచిలీ కమానట!) దాటంగనే బట్టలు దుకాణాలు శురువైనై. కొన్ని బట్టల దుకాణాలను దాటంగనే ఓ సంది వచ్చింది. ఆ సందికి ముందట 'నానక్‌రాం భగవాన్‌దాస్ సైన్స్ కాలేజీ' అని ఒక పెద్ద బోర్డు రాసి పెట్టుంది. ఆ సందిల కెలిపోతే ఆ కాలేజి వస్తదని తెలుసుకున్న.

ఆ సందికి కుడిపక్క ఒక పెద్ద పోస్టాఫీసుంది. దాని ముందట 'జూబిలీ పోస్టాఫీస్' అని రాసుంది. మూసీ నదికి ఇవతలి దిక్కున బస్తీలన్నిటికి ఈ పోస్టాఫీసే పెద్దదట. వచ్చే కారట్లూ, పొయ్యే కారట్లూ మొదట ఇండ్లకే రావాల్నట!

ఆ పోస్టాఫీసుకూ, దాని పక్కకున్న బట్టల దుకాణాలను దాటు కుంట వచ్చి నా సైకిల్ నయాపూలెక్కింది. ఆ పూల్ మీద రెండు దిక్కులున్న ఫుట్‌పాత్‌ల మీద రకరకాల మనుషులు రకరకాల

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# మరుమల్లెలలో మామయ్య...
# మన మల్లాది రామయ్య

తొలకరి జల్లుల, తదుపరి వెల్లువల నాలుగు నెలల కాలం కోసం మనం క్యాలెండర్ వైపు చూస్తే జూన్ నుంచి సెప్టెంబర్ వరకు వచ్చే 122 రోజుల కాలం వర్షర్తువుగా పలకరిస్తుంది. మనసు పులకరిస్తుంది. *1905 జూన్ 16 - 1965 సెప్టెంబర్ 12* మధ్య వచ్చిన ఒక అరవై ఏళ్ళ మూడు నెలల కాలం కూడా చిత్రంగా జూన్ సగంలో మొదలై సెప్టెంబర్ సగంలో ఆగింది. అంత సుదీర్ఘ కాలం వానలొచ్చాయా, వరదలొచ్చాయా? మరైతే ఆ కాలంతో పనేమిటి మనకి?

విధి ఖాతాలో 'జ-మ' అనే జనన మరణ అంశాలున్నాయి. ఇక్కడ ఆ రెండు రోజులు ఒక మనీషి జీవిత తొలి, తుది కాల నిర్ణయాలు. ఆ మనీషి కనుతెరచి ఆనంద తొలకరిని, కనుమూసి కన్నీటి వెల్లువని మిగిల్చారన్నది తెలుగు సాహితీ జగమెరిగిన సత్యం. రెండు దశాబ్దాలు కనీ వినీ ఎరుగని పసందైన తెలుగు మాటల జల్లులు, గీతాల వెల్లువలు సృష్టించిన కథాబహ్మ, కవిరవీ ఆ మనీషే!

*అన్ని మాటలెందుకు, ఆయన మన రామయ్యగారు!*

ఒక పూర్ణ కాలావృతాన్ని (షష్టి పూర్తి) తన జీవిత కాలంగా నిర్ణయించుకున్న దార్శికులు రామయ్య. ఆయన పుట్టినది 'విశ్వావసు' సంవత్సరంలో, గోలోక ప్రాప్తి పొందినదీ 'విశ్వావసు' లోనే! విశ్వమే వాసం ఆయనకి. స్నేహ విశ్వాసమే శ్వాస ఆయనికి. కడ ఊపిరి వరకు మదరాసులోనే ఉండి పోయి ఆయన పొందిన తె'లంగ్' పవర్ పేరు 'హాస్య చతురత'.

ఆయన పుట్టినది భాంద్రపద మాసంలో, దేవలోకానికి తరలి పోయినదీ భాద్రపద మాసంలోనే! అందుకే ఆయన కలం నుంచి కదిలొచ్చిన ప్రతి తెలుగు పదం ఎంతో భద్రంగా మన మనసుల్లో, మన ఇళ్ళల్లో దాచుకున్నామేమో! ఆయన ఆ వైపు వేసిన అడుగులని గంధర్వులు ఎంత భద్రంగా కొలుచుకుంటున్నారో కదా అని అసూయపడుతూ ఉన్నామేమో!

నిండు పున్నమికి ఒక రోజు ముందు పుట్టారాయన. అందుకే వెన్నెలంత హాయినిచ్చే 'శ్వేతాంబరధారి' కాగలిగారు. అరవై (అర వెయ్యి అనుకుంటేనే మేలు, అన్నమయ్య తెలుగుదనంకి అన్నేళ్ళు కాబట్టి) దాటినప్పుడూ మళ్ళీ నిండు పున్నమి చంద్రుని కనులారా చూసి రెండు రోజులాగి కనుమూసిన ఆయనకి ఇంత కచ్చితంగా కాలం లెక్కలెలా తెలుసో?

ఆయన తన జనన-మరణ విషయంలోనూ లెక్క తప్ప లేదు. ఆత్మీయ మిత్రులైన సముద్రాల రాఘవాచార్యులు పుట్టిన మూడేళ్ళకి ఆయన *'రామ! కృష్ణ!'* అంటూ ఒదిగి భువికి దిగడం వినోదం కలిగించిన వింత. వారి కంటే మూడేళ్ళకి ముందే 'రామా.. కృష్ణా... అంటూ కూర్చోవచ్చు కదా' అని వారూ వీరూ అనే దీర్ఘపు ఈసడింపు మాటల అవసరం లేకుండానే ఆయన దివికి ఎగిరి పోవడం విషాదం మిగిల్చిన వింత.

సముద్రాలవారిని ఆప్యాయంగానే కాదు అత్యంత గురుభక్తి తోనూ 'అన్నగారూ' అనే పిలిచేవారట వారు. వారిని సముద్రాల వారూ అంతే వాత్సల్యంతో 'అన్నగారూ' అనే పిలిచేవారట. కళ్ళు రెండైనా చూపు ఒకటే అంటే ఇదే! వీరిద్దరూ ఏకోదరులా అంటే అదీ కాదు. ఒకరికొకరు హితులూ, సన్నిహితులూ, స్నేహితులు... అంతే!

ఆయన గొప్ప కథకుడు. అంతకన్నా గొప్ప కవి. సినిమా అన్నది తెర మీద నడిచే కథ అయినా కథకుడు, కవీ అంతా ఉండిపోయేది తెర వెనుకనే! అప్పటికి ఆయన దొకటే నిర్ణయం - సముద్రాలవారి మాటకి వాదోడుగానూ, పాటలకి చేదోడుగానూ ఉండడం, అంటే... తెర 'వెనువెనుకనే' ఉండిపోవడం.

కాయితం మీద దస్తూరి ఆయనదే అయినా దాని మీద మాటలు పరిచిన కస్తూరి కూడా ఆయనదే అన్న జ్ఞానోదయం ఎప్పుడైతే కలిగిందో సినీ లోకం ఆయనలోని కవిరవికి హారతి పట్టింది.

అంతగా హారతులందుకున్న ఆ తండ్రి చిలుక పలుకుల రాజసాన్ని తెలుగింటి 'చిన్న కోడలు*(1952)*' తొలిసారిగా చూసింది. ఆనందంగా ఆయన్ని 'మామంచి మామయ్య' అని పిలుచుకునీ అంతలోనే ఇంత చక్కని తెలుగుతో ముందు ముందు ఎలా బతుకుతాడో అని కంట తడి చేసుకుంది.

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

డా. తాతిరాజు వేణుగోపాల్

# కర్పూరకేళి

అనగనగా
ఒక మంచి కథ...



**ఇ**ప్పుడు కాదు, చాలానాళ్ల క్రితం –

చుట్టలు చుట్టుకున్న కుంతల బంధాన తురిమిన మల్లెమొగ్గ చందాన ఆ అగ్రహారం కృష్ణాజిల్లా నడిబొడ్డున విలసిల్లి నవ్వేను. ఆ కాలాన, ధర్మం పాదం పొల్లుపోక జర్రున సాగే కాలాన, చేల పసిమి, కృష్ణమ్మ నీలిమ భూమికి ధనమేకాగా, నిబ్బరానికి, నిశ్చింతకి వెతలేని రోజుల్లో....

తెలతెలవారే వేళ, వేగుచుక్క వెలిగే వేళ, కృష్ణాస్నానానికి శివమూర్తియై నడిచే ఆ మహాత్ముడెవరమ్మా! ఊరంతా వంగే వారే, పాదాల కెరగే వారే! పావనం చేయని వాకిలి పచ్చి నీళ్లతో తడవదాయెను, గురుతుల్యులు వారి మాట వినందే నిత్య కృత్యాలు జరగవాయెనే, అయ్యవారింట దైవకుంకుమ నుదుట అద్దందే పవిత్ర కార్యం ఏదీ సాగదాయెను!

కృష్ణాతీరానికి వెలుగు రాగా స్నానమాచరించి, సంధ్య వార్చి, ముక్కున చేయిపెట్టే వేళ, చేత నీరొదిలే వేళ, పొద్దే ఆకసాన నిచ్చెనలు నేసేను, సప్తవర్ణాశ్వాల వెలుగు జిలుగులు కురవనే కురిసేను. మడుగు ధోవతి ఒంటికి చుట్టి, మడతలు మడిచి గోచీపెట్టి, విభూతి ఆ వదనాన అలదగా బ్రహ్మవర్చస్సే కళకళ లాడేను. ఆరని నీటి బిందువులు దేహాన తళతళలాడగా, ముత్యాల సరసే స్నానఘట్టమాయెనేమో – ఎవరికెరుక?

ఇంటి దోవన ఆశీర్వచనాలిస్తూ పోవడమే అలవాటయి పోయె, ఈయక అడుగ సాగదాయె – భక్తికి అంతెక్కడ? – అని వాపోవగా ఇదియే అలవాటాయెను, ఎవరి భక్తికి ఎవరడ్డొచ్చేరు!

సింహద్వారాన పవిత్రజలం ప్రోక్షించేసరికి దైవమే పిలువగా పూజాపీఠం వద్ద కూర్చుండి, గంట గణగణలాడగా ఇల్లే కైలాస మాయె.

అర్ధాంగి పెరడున నిత్యకృత్యం ఆచరించగా, పూజ అయ్యే సరికి రెండవ జాము ప్రొద్దెక్కేను. పెరడున కాకి కావని అరచే ... షడ్రసోపేతం కావచ్చి గృహస్తు నోట నీరు పుక్కిలిం చగా...

పట్టె మంచం జేరి విశ్రమించే వేళ గృహలక్ష్మి ఆకులకు ఈనెలు తీసి ఇచ్చేను. కర్పూర తాంబూలం పుక్కిట బెట్టి ఆ హాయిలో అర్ధాంగిని చతురమే ఆడగా, ఆవిడ చిరునవ్వు దొంతరలు జోలపాటలే అయ్యేను. పడక ఊయల ఝుంమ్మని ఊగే ఊపుకు మనసు ఊహా లోకాలలో దూరాలు సాగిపోయె –

ఆలయాన సాయం సంధ్యాసమయపు గంటల శబ్దం విన వచ్చే వేళ పడకలోని దేహాన్ని కదిలించి లేచి, ముఖప్రక్షాళన కానిచ్చే వరకు ప్రాంగణమే సదస్సు కాగా భాగవత గ్రంథగానాన్ని శ్రోతలు అమందానందాన ఆలకించేరు –

అటుపైన ఎవరింటికి వారు జేరగా సాయంసంధ్యా నిర్వర్తన పూర్తి అయ్యేను.

గృహం గులాబీ పొదైపోయె; మల్లెజాజి పందిళ్లు పెరడంతా చాందినీలు వేయగా; పచ్చని రెమ్మల చూత వృక్షాలు పొంకాలు తేరి నిండుదనాన్నే తెచ్చేను. నిత్యం నీరెత్తే నిమ్మ పుల్లని చలి వాసననే ఉమ్మగించేను;

పెరడున గిర్రున తిరిగే గిలక – ఉరికే నీరు తోట పాదపాల పాదాలను పలుక రించేను, జీవం నింపేను –

ఇదంతా ఎవరి భాగ్యము! ఆ మహానుభావుని గృహలక్ష్మిది కాదటమ్మా! గృహలక్ష్మి భావానికి ఆ ఇల్లాలి తీరే కలసిపోయె; పచ్చని పసిమితో మిసమిసలాడే దేహం మాతృభావాన్ని ప్రతివారి హృదయానా రంగరించి పోసేను; షట్కర్మలే ఏమి, నిత్యం అసం ఖ్యాక ధర్మములకు రెండవ పెద్దయే గదా ఆ దేవత!

మడులుండేను, మాన్యాలుండేను, పైరుండేను, పంటలుండేను, అగ్రహారమే కంఠాభరణం అయ్యేను – అన్నీ ఉన్నట్టయి నదా అంతటితో?

ఏమమ్మా, దేవతా! నీ చేత పిచ్చిమొక్కలే అమృతఫలాలు కాసేను, మోడులే ఆకులు తొడిగి నిత్యనవ్యంగా నిలిచేను; అన్నపూర్ణ చేయియే నీ చేతికి సరిసాటి! ఉత్ప్రేక్షకు తావులేదు,

## సోమంచి వినయభూషణరావు

అమృతమే కురిసేను నీ నోట – అన్నీ కలిగేను, మరి కావలసినది ఇక యేమైనా ఉన్నదా!

అన్నీ ఇచ్చి అసలుది ఇవ్వడేల ఈ దేవుడు? మంచివారికి రోజులు కావమ్మా! – ఈ లోటు జూసి వాపోయేరు సకలం; కాని ఆ దేవతలు మాట వరసకైనా అనుకొనేరా? హృదయాంత రాల్లో ముల్లు గుచ్చుకున్నా పైకి పువ్వులు వెదజల్లేరు, బీరుపోని హృదయాల్లా అందరికీ వెలుగునే ప్రతిబింబించేరు.



'కెవ్వున పసి హృదయం ఒక్కటి గుక్కపెట్టడం లేకపోయె నాయె, చిన్నారి పద ఘూతాలకు ఊగే ఊయల కరవాయె, ఉగ్గుపెట్టే సమయాన గుడగుడ శబ్దమే వినబడదాయె నా ఇంట!

గుళ్లే వెలిసేను, సరసులే ఉబికేను, ఊరంతటా వృక్షాలే మొలిచేను, ప్రతి ఇంటా ఆనందం ముత్యాల పాతరే! ఇదంతా వారి చేతి చలవయే గదా!

ఆ ఇంటి యజమాని ఎంత శ్రేష్ఠుడమ్మా! ఒక వదనమే భార్యను తలపుకు తెచ్చేను. ఒక శరీరమే అతడిని తాకేను, ఇక అందరూ అతడికి మాతృదేవతలే గదా! 'అమ్మా!' అనక మాట సాగదాయెను, ఒకరికే శృంగార భావనగా పలకరింపు, ఒకరి చేతి తాంబూలమే అందుకొంట, పచ్చ తాటి వెలుగు ఒకరిదే సొత్తాయెను, నిష్ఠయే రెండవ నైజమై పోయెను –

అయిదు పదుల జీవితము, వన్నె తరగని శరీర పటిమ!

సోమిదేవి వేడెను – "దేవతా! శివుడే దీనికి వల్లెయనె; సవతిని నాలోన పెట్టుకొని కాచేను; కులము నిలిచేను. అనుగ్రహిం చేరా?"

దేముడు వల్లననెను.

"దైవ ప్రసాదానికి కాలమెప్పుడో! ధర్మము మీరుటేల?"

పార్వతీదేవి మౌనమే పఠించెను; కాని నిత్యమూ ఈ ఆలో చనయే ఆమెను వదలక కుదిపేను.

నిండు బిందె కటిపైన తొణకంగా, పాల సంద్రాన అవత రించిన లక్ష్మీదేవి కాదు గదా ఈమె! భాండాన సంపదలే చిలక రిల్లేను.

అయిన నేమి? ఇదేమి దైవలీలో! నోచిన నోములు లెక్కలేక పోయె, చేతులు దాటిన దానాలు దక్షిణలు కోకొల్లలే!

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500 (0) 2707 7599 (R)
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044.
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020.